PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 11 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 08 జనవరి 2026

## కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్...




## జాతీయ సదస్సు కరపత్రం ఆవిష్కరణ




## చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో...

వెనిజువెలా కొత్త అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు

కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా




## ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు

అవేవీ పట్టించుకోకుండా భారత్ భద్రతపై దృష్టి

విదేశాంగమంత్రి జైశంకర్ వ్యాఖ్య






## సిఎం కప్ క్రీడల పోస్టర్ ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, సోనీబాల తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి, 28 నుంచి31 వరకు మండలస్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి.మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?

అధికారులను సన్నద్ధం చేసిన కమిషనర్

కలెక్టర్లు, అఅధికారులతో వీడియో కాన్ఫరెన్స్

ఓటర్ల జాబితాల సవరణ, అభ్యంతరాలపై షెడ్యూల్

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశం



**హైదరాబాద్,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికలు సమమర్థంగా నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ మిగతా2లో...



## సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్

ప్రపంచ పర్యాటకంగా తెలంగాణ అభివృద్ధి

అధికారులతో కలసి సమీక్షించిన మంత్రి జూపల్లి

**హైదరాబాద్,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు మిగతా2లో...

## గిరిజన సంక్షేమానికి కృషి

ఎప్పుడూ లేనంతగా నిధుల కేటయింపు


రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన సీతక్క

**ములుగు,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** గిరిజనలు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, గతంలో ఎప్పుడూ లేని విధంగా రేవంత్ నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మిగతా2లో...



## ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు

- పుదుచ్చేరి, తమిళనాడుకు ఉత్తమ్ నియామకం



**న్యూఢిల్లీ,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలకు సీనియర్ పరిశీలకులను ఏఐసీసీ బుధవారం నాడు నియమించింది. అస్సాం, కేరళ, తమిళ నాడు -పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌కు ఈ పరిశీలకులను నియమించింది. ఈ నియమ కాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ పరిశీలకుడిగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల మిగతా2లో...

## ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

- ఐదు కేసుల్లో బెయిల్‌ను తిరస్కరించిన నాంపల్లి కోర్టు




**హైదరాబాద్,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. మిగతా2లో...



## ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

● ముగ్గురు మంత్రులు ఉన్నా ఒరిగిందేమీ లేదు

● బీఆర్ఎస్ సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

**ఖమ్మం,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేసిందేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ మాట్లాడారు. నాడు ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కేసీఆర్‌గారు సీతారామసాగర్ ప్రాజెక్టును నిర్మించతలపెట్టి 90 శాతం పనులను పూర్తిచేశారని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో 7.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, గోదావరి జలాలపై పూర్తి హక్కులు ఖమ్మం జిల్లాకే దక్కాలని నాడు కేసీఆర్ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ఆదరించండి

- కేంద్రమంత్రి బండి సంజయ్ వినతి



**హైదరాబాద్,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిజెపితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లనే రాష్ట్రం పురోగమనిస్తుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో భారత్ ఉజ్వలంగా ఉందన్నారు. తెలంగాణలో కూడా భవిష్యత్ బాగుండాలని కోరుకుంటు న్నామని అన్నారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భాజపాకు అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయ న హామీ ఇచ్చారు. ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో పలుచోట్ల బిజెపి బలం చాటింద న్నారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ బిజెపిని ఆశీర్వదించాలన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో నిర్మించనున్న సింథటిక్ ట్రాక్ స్థలాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ పరిశీలించారు. స్థల విషయమై ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రణాళిక అభివృద్ధి కమిటీతో సమీక్షించారు. అనంతరం మిగతా2లో...

PCW తెలుగు దినపత్రిక



# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు, టైమ్‌లైన్స్‌పై కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. అందుకోసం బుధవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ÷ూష్ట్ర వ్యాప్తంగా గతేడాది డిసెంబర్‌లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించింది. తాజాగా.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. అందుకోసం జిల్లా, మున్సిపల్ ఉన్నతాధికారులతో ఎస్ఈసీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని ఒక చర్చ సైతం సాగుతోంది. ఈ క్రమంలో తాజా ఆదేశాల మేరకు జనవరి 12లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. అలాగే జనవరి 13న టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఇక.. జనవరి 16న పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది. బ్యాలెట్ బాక్సులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎస్ఈసీ ఆదేశించింది. ఇక 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశమిచ్చిందని వివరించింది. ఎఫ్ఎస్‌టీ, ఎస్–ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని జారీచేసిన ఆదేశాల్లో ఎస్ఈసీ స్పష్టం చేసింది. జనవరి 12 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, 13 వరకు అభ్యంతరాల పరిశీలన ప్రారంభం, 16న ఓటరు జాబితా విడుదల చేయాలని ఆదేశం ఇచ్చారు. సమావేశంలో భాగంగా కలెక్టర్లకు ముఖ్యంగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాల ప్రచురణపై డెడ్‌లైన్లు నిర్దేశించారు. జనవరి 12వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రచురించాలని ఈసీ ఆదేశించింది. 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ముసాయిదా జాబితాను విడుదల చేసి, వెంటనే టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇక, జనవరి 16వ తేదీ లోపు పోలింగ్ స్టేషన్ల పూర్తి వివరాలతో పాటు ఫోటోలతో కూడిన తుది జాబితా, తుది ఓటర్ల జాబితాను వార్డు పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ చర్య ద్వారా ఓటర్లకు తమ పోలింగ్ కేంద్రం, వివరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులపై కూడా ఈసీ కలెక్టర్లకు దిశానిర్దేశర చేసింది. పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బంది నియామకం, రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్/సర్వైలెన్స్ స్క్వాడ్లు నియమించి, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని కమిషన్ సూచించింది. మరోవైపు, ఎన్నికల ఏర్పాట్లు పారదర్శకంగా, సమయపాలనతో జరిగితేనే ప్రజాస్వామ్య ప్రక్రియ బలోపేతమవుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. కలెక్టర్లు ఈ డెడ్‌లైన్లను కచ్చితంగా పాటిస్తూ, అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని ఆదేశించారు. అయితే, మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈసీ తీసుకున్న ఈ నిర్ణయాలు ఎన్నికల వేళ కీలకంగా మారనున్నాయి. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎన్నికలు జరగాలనే లక్ష్యంతోనే ఈ ఆదేశాలుజారీచేసినట్లు కమిషన్ వర్గాలు వెల్లడించాయి.

# సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ఫ్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం వినోదం కాదు, ఇది రాష్ట్ర ఆర్థిక రంగానికి చుక్కాని. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తూ రెవెన్యూను, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. పర్యాటకం ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ రంగాలను ప్రభావితం చేస్తుంది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశమిస్తుంది. ప్రపంచాన్ని కొత్తగా చూడటం ఎలాగో నేర్పుతుంది. హోటళ్లు, రవాణా, రిటైల్ షాపులు దీనివల్ల భారీగా లబ్ధి పొందుతాయి. అంతేకాదు.'క్రాస్ కల్చరల్ ఇంటరాక్షన్'– అంటే వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, నేపథ్యాలు ఉన్నవారి మధ్య బంధం బలపడేలా చేస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పర్యాటకుల కోసం ఏర్పాటు చేసే రహదారులు, ఎయిర్‌పోర్టులు, తాగునీరు, పారిశుద్ధ్య సేవల అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. నూతన పర్యాటక విధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధి కోసం 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను గుర్తించాం అని జూపల్లి అన్నారు. టూరిజం కాంక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ ద్వారా 22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా సుమారు 90,000 ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో 19.44 మీటర్ల అతిపెద్ద బతుకమ్మ, 1,354 మంది మహిళలతో నృత్యం ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశామన్నారు. మిస్ వరల్డ్ వేడుకలు, గ్లోబల్ సమ్మిట్‌ల నిర్వహణతో తెలంగాణ పెట్టుబడులకే కాదు, వ్యాపారానికి, పర్యటనకు అత్యంత 'సురక్షితమైన రాష్ట్రం' అని నిరూపించాం అన్నారు. మన పండుగలు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సంక్రాంతికి 'అతిథి దేవోభవ' అనే ఆత్మీయ సంస్కారంతో ఆతిథ్య రంగం సిద్ధంగా ఉందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థాయిలాండ్, కొరియా, జపాన్, పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ / ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు. రాత్రి వేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే 'నైట్ ఫ్లయింగ్'కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ కానుందని అన్నారు. తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక వద్ద సుమారు 100 చేనేత, హస్తకళల స్టాల్స్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రుచులతో కూడిన 60 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ సహకారంతో జరిగే ఈ ఉత్సవంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి హైదరాబాద్ లో స్థిరపడిన వారు తమ ఇళ్లలో తయారు చేసిన 1,200 కంటే ఎక్కువ రకాల మిఠాయిలనుప్రదర్శిస్తారని అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జనవరి 16 నుండి 18 వరకు నిర్వహించబడుతుందన్నారు. ఐరోపా దేశాలకు నుంచి వచ్చే ప్రతినిధులతో అంతర్జాతీయ స్థాయి 15 బెలూన్లతో ప్రదర్శన. ఉదయం పూట హైదరాబాద్ శివార్లలో, సాయంత్రం వేళ పరేడ్ గ్రౌండ్స్‌లో 'నైట్ గ్లో బెలూన్స్' ప్రదర్శన ఉంటుందన్నారు. జనవరి 16 / 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలోఅత్యాధునిక డ్రోన్లు, మల్టీ–కలర్ ఎఇడి లైట్లు, గగనతల విన్యాసాలతో ఈ షో సాగనుంది. ఇది భారతీయ సాంస్కృతిక వారసత్వం నుండి ఆధునిక ఆవిష్కరణల వరకు సాగిన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. హైదరాబాద్ – సోమశిల – శ్రీశైలం సర్క్యూట్‌లో పూర్తిస్థాయి హెలీ టూరిజం సేవలు అందుబాటులోకి వస్తాయి. నాగార్జున సాగర్, సోమశిల, బస్వాపూర్ ప్రాంతాలను ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్లుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా మార్చడానికి ప్రత్యేక సొసైటీ స్థాపన చేస్తున్నామని అన్నారు. పర్యాటకుల భద్రత కోసం 'టూరిస్ట్ పోలీస్' అందుబాటులోకి వస్తుందన్నారు. పర్యాటకం అంటే కేవలం సందర్శన కాదు, అది ఒక అనుభూతి. అది మనల్ని మూసధోరణుల నుంచి బయటపడేలా చేసి, మానసిక వికాసానికి, ఉత్సాహానికి దోహదపడుతుంది. వారసత్వ కట్టడాల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ మా ప్రభుత్వ బాధ్యత.

మన పర్యాటకానికి యువత, టెక్కీలు, మీడియా, సెలబ్రిటీలు మరియు ఇన్‌ఫ్లుయె న్సర్లు రాయబారులుగా మారి... 'తెలంగాణ జరూర్ ఆనా' అంటే తెలంగాణకు తప్పక రండి అనే ఆత్మీయ పిలుపును ప్రపంచానికి చాటాలని కోరుతున్నట్లు వెల్లడించారు.

# గిరిజన సంక్షేమానికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, స్థానిక డీడీ దబ్బకట్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఆదివాసీల ఆత్మగౌరవం, అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర రూపుదిద్దుకుంటుందని, జాతర పవిత్రతను కాపాడాలని మంత్రి సీతక్క సూచించారు. పూజారులు, ఆదివాసీ సంఘాల నాయకుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలన్నారు. జాతర నిర్వహణపై ఆదివాసీ సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను తెలపాలని సూచించారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసం మేడారం జాతర కలకలాం గుర్తుండిపోయేలా ఆలయ ప్రాంగణం రూపుదిద్దుకుంటుందని వెల్లడించారు. చిలకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకొచ్చేటప్పుడు ఆదివాసీ యువజన సంఘాలు సమన్వయం పాటించాలని, వలంటరీ సభ్యులకు, మహిళలకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. జాతర సమయంలో ఇసుక లారీల రవాణాను పూర్తిగా నిలిపివేయనున్నట్లు వివరించారు. జాతరకు వచ్చే భక్తులు ఏ విధంగా దర్శనం చేసుకోవాలనే అంశంపై ప్రత్యే క రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించామని అన్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా జాతరకు ఏర్పాట్లు చేస్తున్నామని, అభివృద్ధిక శ్రీకారం చుట్టామని అన్నారు.

# కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్... ముగ్గురు ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూకశ్మీర్ లోని కథువా జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఇద్దరు ముగ్గురు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్టు సమాచారం అందడంతో గాలింపు చర్యలు జరుపుతున్నట్టు అధికారులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో బిలావర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కమద్ నల్లా సమీపంలో ఒక టెర్రరిస్టును స్థానికులు గుర్తించారు. ధన్ను పరోల్ వద్ద కూడా ఉదయం అతన్ని చూసినట్టు అధికారులకు సమాచారం అందింది. దీంతో అదనపు బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఎస్‌ఓజీతో పాటు సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్టు జమ్మూ ఐజీపీ భీమ్ సేన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఏడాది భద్రతా బలగాలు చేపట్టిన తొలి కీలక ఆపరేషన్ ఇదేనని, జమ్మూ ఐజీ, కథువా ఎస్ఎస్‌పీ శర్మ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారని భద్రతా బలగాలు తెలిపాయి. ప్రస్తుతం ఎదురెదురు కాల్పులు కొనసాగుతున్నాయి.



# చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో...

**వాషింగ్టన్,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో దఫా పాలనలో విదేశాంగ విధానం ద్వారా తన ఆకాంక్షలను తీర్చుకునే పనిలో పడ్డారు. రాత్రికి రాత్రి వెనెజువెలాపై కమాండో దాడి జరిపి ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా అమెరికాకు తరలించి ట్రంప్ తన పంతం నెరవేర్చుకున్నారు. అంతటితో ఆగని ట్రంప్.. దక్షిణ అమెరికా దేశాన్ని మొత్తం తానే నియంత్రిస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ప్రభుత్వానికి ట్రంప్ కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. వెనెజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలని, ముఖ్యంగా హెవీ క్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. వెనెజువెలా చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే తాను పెట్టిన ఈ షరతులు పాటించాలని ట్రంప్ టీమ్ స్పష్టం చేసినట్లు ఏబీసీ న్యూస్ నివేదిక వెల్లడించింది. 'మొదట ఆ దేశం (వెనెజువెలా) చైనా, రష్యా, ఇరాన్, క్యూబాతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. రెండోది.. వెనెజువెలా చమురు ఉత్పత్తిలో అమెరికాతో ప్రత్యేక భాగస్వామిగా ఉండేందుకు, భారీ ముడి చమురు విక్రయాల్లో అమెరికాకు అనుకూలంగా ఉండేందుకు అంగీకరించాలి' అని ట్రంప్ టీమ్ షరతులు పెట్టినట్లు సదరు నివేదిక పేర్కొంది.

# ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు

**న్యూఢిల్లీ,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):**
పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడంపై విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. లక్సెంబర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యులతో మాట్లా డుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాయం చేయాలనుకునే వారితో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. అదే.. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే మాత్రం వాటికి అలాగే సమాధానం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలు దేనిని ఏమేరకు ప్రభావితం చేస్తాయో చెప్పడం కష్టమన్నారు. ఆలోచన లేకుండా ఎక్కడో దూరంగా కూర్చొన్నవారు.. ఉచిత సలహాలు ఇస్తున్నారని, అవి కొన్నిసార్లు స్వార్థంగా, నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు తమ స్వార్థం కోసం మాత్రమే పని చేస్తున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై పలు దేశాలు భారత్‌కు సలహాలు ఇచ్చాయన్నారు. కానీ అవేవీ పట్టించుకోకుండా దేశ భద్రత కోసం భారత్ ముందుకుసాగిందన్నారు.

# ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షణకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులను నియమిం చింది. అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అస్సాం ఎన్నికల పరిశీలకులుగా భూపేష్ భగేల్, డీకే శివకుమార్, బంధు టిర్కి, కేరళకు సచిన్ పైలెట్, కేజె జార్జ్, ఇమ్రాన్, కన్హయ్య కుమార్, తమిళనాడు, పుదుచ్చేరికి పరిశీలకులుగా ముఖుల్ వాస్కి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజి మహ్మద్ నిజాముద్దీన్.. పశ్చిమ బెంగాల్‌కు సుదీప్ రాయ్ భర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్, ప్రకాష్ జోషిని నియమించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శ కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. అస్సాం రాష్ట్రానికి మాజీ సీఎం భూపేష్ బఘేల్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బంధు తిర్కీ ఏఐసీసీ సీనియర్ పరిశీలకులుగా నియమితులయ్యారు. కేరళ పరిశీలకులుగా రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్, కేజే జార్జ్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢి, కన్హయ్య కుమార్ నియమితులయ్యారు. తమిళనాడు, పుదుచ్చేరి పరిశీలకులుగా ముకుల్ వాస్నిక్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజీ మె?హమ్మద్ నిజాముద్దీన్ పరిశీలకులుగా ఉంటారు. పశ్చిమబెంగాల్‌కు సుదీప్ రాయ్ బర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్ పరిశీలకులుగా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ వ్యూహాలను అమలు చేయడం, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారానికి సమన్వయం చేయడంలో సీనియర్ పర్యవేక్షకులు కీలక పాత్ర పోషించనున్నారు.

# ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి ఇటీవల నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. ఈ బెయిల్ పిటిషన్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తాను హైదరాబాద్ వదిలి వెళ్లనని.. పోలీసు విచారణకు సహకరిస్తానని రవి కోర్టుకు తెలిపారు. ఇకపై పైరసీ చేయనని మొర పెట్టుకున్నాడు. మరోవైపు కేసు దర్యాప్తు దశలో ఉన్నదని పోలీసులు కోర్టుకు తెలిపారు. అలాగే ఇమ్మడి రవికిరవికి పలు దేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఐబొమ్మ రవి అభ్యర్థనను తోసిపుచ్చింది. ఐదు కేసుల్లోనూ బెయిల్ ఇచ్చేందుకు తిరస్కరించింది. ఆ బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ఆదరించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన విలేకరుల తో మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా జమ్మికుం ట, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.కోటి వ్యయంతో ఆధునిక పరికరాలను సమకూర్చానని చెప్పారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు చర్యలు తీసుకుంటా మన్నారు. జమ్మికుంటలోని అంబేడ్కర్ కాలనీ, హౌసింగ్‌బోర్డ్ కాలనీ ముంపు ప్రాంతాలను కాపాడతానని, వరదకాలువ నిర్మాణాన్ని చేపడతామన్నారు.

# ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు కమిషన్‌లకు కక్కుర్తిపడి ప్రాజెక్టును పక్కనపెట్టారని మండిపడ్డారు. ఆ ముగ్గురు మంత్రులు ప్రజలకు మేలు చేయగల మొనగాళ్లు కాదని, మోసగాళ్లని కేటీఆర్ విమర్శించారు. వారు 30 శాతం చొప్పున కమీషన్‌లు వసూలు చేసి జేబులు నింపుకోవడమే తప్ప జిల్లాకు పనికొచ్చే పనులు ఒక్కటి కూడా చేయడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో ఈస్ట్‌మన్ కలర్‌లో సినిమా చూపెట్టారని, ఇదిస్తాం.. అదిస్తాం అని నోటికొచ్చిన హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఏదీ ఇవ్వలేదని విమర్శించారు. అశ్వారావుపేటలో ఒక్క సీతారామసాగర్ ప్రాజెక్టు ద్వారా 1.30 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేలా కేసీఆర్ డిజైన్ చేశారని కేటీఆర్ చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు, ఇల్లందు నియోజకవర్గంలో 20 వేల ఎకరాలకు, కొత్తగూడెంలో 10 వేల ఎకరాలకు, వైరాలో 20 వేల ఎకరాలకు నీళ్లిచ్చేలా కేసీఆర్‌గారు సీతారామ ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ ఆ ప్రాజెక్టును ప్రభుత్వం పక్కనపెట్టింది. ఈ రెండేళ్లలో ప్రభుత్వం చేసింది ఏమైనా ఉందంటే.. అది ఎగవేతలు, కూల్చివేతలు, పేల్చివేతలేని, కేటీఆర్ ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపి నామా నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్, రాజ్యసభ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ఏటూరునాగారంలో రాష్ట్ర స్థాయి 6వ గిరిజన సంక్షేమ క్రీడా పోటీలు ప్రారంభం







**క్రీడా జ్యోతి వెలిగించి పోటీలకు శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్క**

**"ఆదివాసీ యువత క్రీడల్లో రాణించాలి": మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా, జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటిడిఏ జంబోరి మైదానం రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడలతో క్రీడా ప్రాంగణంగా మారింది. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 6వ రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షేమ క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి సీతక్క గారు క్రీడా జ్యోతి వెలిగించి అధికారికంగా క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూఆదివాసీ, గిరిజన విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం, క్రీడల్లో నైపుణ్యం ఉన్న యువతను ప్రోత్సహించడం, రాష్ట్ర స్థాయి అవకాశాలు కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులు, గిరిజన క్రీడాకారుల సంక్షేమానికి పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, వారి ఎదుగుదల, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎప్పుడూ ముందుంటారని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడా పోటీలు ములుగు జిల్లాలో నిర్వహించడం గర్వకారణం అని పేర్కొన్న మంత్రి సీతక్క గారు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఈ పోటీలకు హాజరైన క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గిరిజన యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,గిరిజన సంక్షేమ శాఖ, క్రీడా శాఖ అధికారులు, క్రీడాకారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడలతో ఏటూరునాగారం జంబోరి మైదానం ఉత్సాహం, ఉల్లాసం, క్రీడా స్ఫూర్తితో మార్మోగింది.

## జాతీయ సదస్సు కరపత్రం ఆవిష్కరణ





**పరకాల, జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు కరపత్రాన్ని బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం ఆవిష్కరించారు. ఈ నెల 23న సదస్సును నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. బేటి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ సదస్సు ప్రధాన అంశం ఆధునిక ప్రపంచంలో పర్యావరణ సుస్థిరతకు సంబంధించి పలు కొత్త పోకడలు (novel trends) మరియు సవాళ్లు (challenges) ప్రాముఖ్యత'పై కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులకు వివరించినట్లు తెలిపారు. విద్యా రంగంలో నూతన ధోరణులను అధ్యయనం చేయడమే సదస్సు ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డా. ఎ. శ్రీనివాస్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. టి. భీంరావు, కళాశాల స్టాఫ్ సెక్రటరీ డా. ఎలిశాల అశోక్, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డా. జి. రామకృష్ణ, రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు డా. ఆడెపు రమేష్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరి రక్షణలో సాయుధ పోలీసుల పనితీరు అభినందనీయం



**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





**హన్మకొండ, జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతల పరి రక్షణలో సాయుధ పోలీసుల పనితీరు అభినందనీయ మని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం సిటి ఆర్మూడ్ రిజర్వ్ విభాగాన్ని తనిఖీ చేసారు. ఈ ఉదయం పోలీస్ పరేడ్ మైదానంకు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్ అధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాయుధ పోలీసులు నిర్వహించిన పోలీస్ పరేడ్‌ను పోలీస్ కమిషనర్ తిలకించారు. అనంతరం పోలీస్ కమిషనర్ సిబ్బందికి అయుధాలపై వున్న పరిజ్ఞానం, వాటిని వినియోగించే పద్దతులు, సిబ్బంది నిర్వహించే అయుధ పరేడ్, వ్యాయామం, యోగా మొదలెఎనవి పరిశీలించిన ఈ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బంది క్షేత్ర స్థాయిలోనే రివార్డులను ప్రకటించారు. వీటితో పాటు పోలీసు కమిషనర్ డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజబుల్, మోటార్, అయుధగారం విభాగాల పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి సిబ్బంది పని తీరును సిపి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆకట్టుకున్న రుద్రమ వుమెన్స్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ విన్యాసాలువరంగల్ పోలీస్ విభాగం ఏర్పాటయిన అనంతరం వరంగల్ కమిషనరేట్ విభాగంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల తో మొట్ట మొదటి సారిగా రుద్రమ ఉమెన్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ విభాగం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విభాగంలో పనిచేసే మహిళలు పురుషులతో సమానంగా ప్రత్యేకంగా కంమాండో తరహాలో శిక్షణ పూర్తి చేయడంతో పాటు, అన్ని దేహదారుఢ్య శిక్షణ, అయుధ శిక్షణలో ఈ రుద్రమ ఉమెన్స్ పోలీస్ స్పెషల్ ఫోర్స్ విభాగం మహిళా పోలీసుల పని తీరును పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమెన్ స్పెషల్ ఫోర్స్ సిబ్బంది తమ కళ్ళకు గంతలు కట్టుకోని వారికి ఇచ్చిన అయుధాలను విడదీయడంతో పాటు, తిరిగి వాటిని జోడిపరచడం లాంటి విన్యాసాలను తిలకించిన పోలీస్ కమిషనర్ రుద్రమ ఉమెన స్పెషల్ పోలీస్ ఫోర్స్ సిబ్బందిని అభినందించడంతో పాటు వారికి రివార్డులను ప్రకటించారు. ఈ తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది అప్పగించిన విధులు సమర్థవంతంగా పూర్తి చేయాలని, శాఖ పరంగా సిబ్బంది ఏదెఎన సమస్యవుంటే తన దృష్టికి తీసుకరావాలని తెలియజేసారు. ఈ తనిఖీల్లో అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, శ్రీనివాస్, రవి, ట్రెయినీ ఐపిఎస్ మనిషా నేహ్రా, ఏసిపిలు నాగయ్య, సురేంద్ర, ఆర్.ఐ స్పర్జన్ రాజ్, సతీష్, శ్రీధర్, చంద్ర శేకర్‌తో పాటు ఆర్.ఎస్.ఐ లు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

## రహదారి భద్రత వారోత్సవాలు ర్యాలీ, అవగాహనా కార్యక్రమం





**వరంగల్,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలను అనుసరించి మొదటి అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి -కం-చైర్మన్, న్యాయ సేవాధికార సంస్థ, హనుమకొండ బి. అపర్ణాదేవి రహదారి భద్రత వారోత్సవాలను ప్రారంభించారు. ఈ రోజుల్లో అందరికి వాహనాలు అందుబాటులో ఉన్నాయని, అందరు కూడా భద్రత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. వాహన చోదకులు సురక్షితమైన బెల్ట్స్ మరియు సురక్షిత దూరాలు పాటించి వాహనం నడపాలని తెలిపారు. గత సంవత్సరం దేశం మొత్తంలో 4.5 కోట్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయని, కొంత భద్రత ప్రమాణాలు పాటిస్తే ఇవి నిర్మూలించా గలుగుతామని తెలిపారు. వాహన చోదకులు డ్రైవింగ్ చేసేప్పుడు మొబైల్ ఫోన్ వాడవొద్దని, అతి వేగం ప్రాణానికి హాని అని తెలిపారు. వాహన చోదకులకు ప్రతి ఒక్కరికి భద్రత ప్రమాణాల అవగాహనా కోసం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందుకోసం సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ జి. రామలింగం, ప్రధాన సీనియర్ సివిల్ న్యాయమూర్తి -కం-కార్యదర్శి, న్యాయ సేవాధికార సంస్థ, హనుమకొండ, శ్రీమతి ఎన్,శాంతి సోని, ప్రధాన జూనియర్ సివిల్ న్యాయమూర్తి, సిహెచ్ . శ్రావణ స్వాతి, మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి, బి.అనూష, రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి, ప్రియాంక సిరిసిల్ల, మూడవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి, పి. సత్యనారాయణ, అధ్యక్షులు-హనుమకొండ బార్ అసోసియేషన్, న్యాయ వాదులు, న్యాయ సిబ్బంది, జి. వేణుగోపాల్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్-హనుమకొండ, . సత్యనారాయణ, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ ట్రాఫిక్ పాల్గొన్నారు.

## వందేమాతరం 150వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**ఈ రోజు ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు లభించిందంటే అది రాజ్యాంగం వల్లే సాధ్యం**

**యువత దేశ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి**

**ప్రతి విద్యార్థిని రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మిబాయిలను స్ఫూర్తిగా తీసుకొని ధైర్యంగా ముందుకు సాగాలి**

**ప్రస్తుత విద్యార్థులే ఫ్యూచర్ ఇండియా**

**సోషల్ మీడియ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి**

**విద్యార్థుల భవిష్యత్ వారి చేతుల్లోనే ఉంది**

**రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**






**హన్మకొండ, జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ లోని పింగళి మహిళ డిగ్రీ కళాశాలలో భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సి బి సి) నిర్వహించిన వందే మాతరం 150వ వార్షికోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సీబీసీ ఏర్పాటు చేసిన వందేమాతరం భారత రాజ్యాంగ చరిత్ర తెలియజేసే ఫోటో ఎగ్జిబిషన్ ను ఎంపీ ప్రారంభించి సందర్శించారుఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే ఈ రోజు ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు లభించిందని, ఈ గొప్ప అవకాశాన్ని దేశానికి అందించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. చదువే పేదరిక నిర్మూలనకు ప్రధాన ఆయుధమని, సమాన హక్కులు అందించే శక్తి ఒక్క చదువుకే ఉందని స్పష్టం చేశారు. వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజల్లో దేశ భక్తిని రగిలించిన మహత్తర ప్రేరణగా నిలిచిందని తెలిపారు. దేశ స్వాతంత్ర్య సాధన కోసం అనేక మంది వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. యువత దేశ చరిత్రను తెలుసుకొని, దేశ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. భారతదేశం సర్వమత సమ్మేళనమని, మన దేశం సంస్కృతిఉసాంప్రదాయాలకు నిలయమని పేర్కొన్నారు. సరోజిని నాయుడు, దుర్గాబాయి దేశ్‌ముఖ్ వంటి మహిళా నాయకుల సేవలను స్మరించుకుంటూ, ప్రతి విద్యార్థిని రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మిబాయిలను స్ఫూర్తిగా తీసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. మహిళలు విద్యతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లో మరింత ముందుకు రావాలని అన్నారు. ప్రస్తుత విద్యార్థులే భవిష్యత్ ఇండియా అని పేర్కొన్న ఎంపీ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. అలాగే సోషల్ మీడియ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, తమ భవిష్యత్ తమ చేతుల్లోనే ఉందని, చదువుపైనే పూర్తి నియంత్రణ ఉండాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవ వంటి అన్ని రంగాల్లో చురుకుగా పాల్గొనాలని, అప్పుడే దేశభక్తి, ఐక్యత, సమానత్వ విలువలతో కూడిన సమగ్ర ప్రతిభ వికసిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి బి సి అసిస్టెంట్ డైరెక్టర్ కోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో రెచ్చిపోతున్న కాపర్ దొంగలు

- మంగపేట మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం
- అర్ధరాత్రి దోపిడీ రైతుల్లో ఆందోళన



**ములుగు జిల్లా, జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):**ములుగు జిల్లా మంగపేట మండలంలో కాపర్ దొంగల ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మండల పరిధిలోని బోర్ నర్సాపూర్ గ్రామ పంట పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి అందులోని విలువైన కాపర్ వైర్లను ఎత్తుకెళ్లిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు ట్రాన్స్‌ఫార్మర్ పూర్తిగా ధ్వంసమై, విడిభాగాలు చుట్టూ చిందరవందరగా పడి ఉండటాన్ని చూసి ఆశ్చర్యంతో పాటు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనతో ఆ ప్రాంతానికి విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. విద్యుత్ లేకపోవడంతో బోర్లు పనిచేయక పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే వర్షాభావం, సాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న తమపై దొంగల దాడి మరో భారం వేసిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు గతంలో కూడా జరిగినప్పటికీ దొంగలపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే వారు మరింత ధైర్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వెంటనే దొంగలను గుర్తించి అరెస్ట్ చేయాలని, అలాగే పంట పొలాల ప్రాంతాల్లో రాత్రి గస్తీని పెంచాలని పోలీసు, విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు. కాపర్ దొంగతనాలపై కఠిన చర్యలు చేపట్టకపోతే రైతుల జీవనాధారం ప్రమాదంలో పడే పరిస్థితి ఉందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.



# “పుష్పాలంకరణ”

**వరంగల్,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖిలా వరంగల్ మండలం దూపకుంట గ్రామానికి శ్రీమతి శ్రీ కంచర్ల సంధ్యా రాణి- రమేష్ గార్ల ప్రథమ పుత్రిక కీర్తన “పుష్పాలంకరణ” కార్యక్రమానికి హాజరై ఆశీర్వదిస్తున్న కేయు జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్, ఈ కార్యక్రమంలో, తెలంగాణ స్టేట్ అవుట్ సోర్సింగ్ అండ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ నాయకులు ప్రవీణ్ కుమార్, రాష్ట్రస్థాయి జానపద కళాకారుడు ఆకులపల్లి కరుణాకర్, BRS 17 వ డివిజన్ కార్యదర్శి మారపాక రాజీవ్ గాంధీ, మంద స్వామి, జన్ను రమేష్, తదితరులు ఉన్నారు.

# నూతన గ్రంథలయం ఏర్పాటు చేయాలి

- **జిల్లా గ్రంథలయం చైర్మన్ కోటరాజు బాబుకి వినతి పత్రం అందజేత**



**చిట్యాల జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని గ్రంథలయమును జిల్లా గ్రంథలయ శాఖ చైర్మన్ కోటరాజు బాబు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. గ్రంథలయంలో వసతులు, పాఠ్యపుస్తకాలు ,దినపత్రికలు పాఠకులకు కావలసిన పుస్తకాలు మరియు సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రంథలయ భవనం లేక గ్రామపంచాయతీలో నడుస్తున్నందున వెంటనే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో పక్కా భవన నిర్మాణాన్ని త్వరలో చేపడుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, గ్రామపంచాయతీ నాలుగో వార్డ్ మెంబర్ తవుటం నవీన్, గ్రామ ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట జనవరి 07(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హక్కు పత్రాలు కలిగిన రైతులు బోర్లు వేసుకుంటున్న సందర్భంలో అటవీ శాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.దీంతో సంబదించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ఇటువంటి సమస్య మళ్లీ పునరావృతం కాకుడదని కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేశారు.

# కాటమనేనిని సన్మానించిన కేటీఆర్

**కల్లూరు, జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :**చశీద్రుపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కాటమనేని విజయలక్ష్మి ,భర్త సీనియర్ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావును బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సన్మానించారు. బుధవారం ఖమ్మంలో జిల్లాలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. హాజరైన కేటీఆర్ కల్లూరులో బీఆర్ఎస్ సర్పంచులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో కల్లూరు మండల సర్పంచులు కార్యక్రమానికి హాజరై ఆయన చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, మండల అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని ఎమ్మార్వోకి వినతి పత్రం





**గంగాధర జనవరి 7(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు తెలంగాణ రాజ్యాధికారం పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు మరియు చొప్పదండి నియోజకవర్గం బీసీ నాయకులు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు వెంకటేష్ ఆధ్వర్యంలో మాట్లాడుతూ తెలంగాణలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో వెనుకబడిన తరగతుల సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ 11405. 31 కోట్లు, ఖర్చుపెట్టిన బడ్జెట్ 2426.20 కోట్లు మాత్రమే దీనికి బీసీ సబ్ ప్లాన్ వుంటే కేటాయించిన బడ్జెట్ వచ్చే ఆర్థిక సంవత్సరం లో కలిసి వచ్చేది దీని వల్ల బీసీలు తీవ్రంగా నష్టపోతున్నారు అని అందు కారణంగా బీసీ సబ్ ప్లాన్ చట్టం చేసి సబ్ ప్లాన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు కొప్పుల వెంకటేష్,గంగాధర మండల అధ్యక్షుడు మ్యుర గంగరాజు,మహిళా అధ్యక్షరాలు నాగారపు పల్లవి, ఒగ్గు శ్రీనివాస్, వందనాల ఆంజనేయులు , మ్యుర పరశురామ్,పలుమారు సాగర్,బోయినపల్లి మండల నాయకులు , కొంకటి శ్రీధర్,పొత్తూరి సుభాష్,సోషల్ మీడియా జగిత్యాల జిల్లా కన్వీనర్ బూత్కూరి మధు,గంగాధర మండల సోషల్ మీడియా కన్వీనర్ గుండ సతీష్, బీసీ నాయకులు మడ్లపెల్లి శ్రీనివాస్, బండారి మల్లేశం ,శివరాత్రి రజినీ కుమార్, వైద భరత్,జడ మల్లయ్య,నాగుల నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# శబరికి పయనమైన... అయ్యప్ప స్వాములు...

- **ఖానాపురం రామాలయంలో స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ రాజు, సొసైటీ మాజీ డైరెక్టర్ సాంబయ్య**



**ఖానాపురం, జనవరి 07; (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో రామాలయంలో అయ్యప్ప స్వాముల దీక్ష లో భాగంగా ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ మరియు ఉపసర్పంచ్ ఉప్పు రాజు, మాజీ సొసైటీ డైరెక్టర్ నీలం సాంబయ్య లు అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించి స్వాముల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. రామాలయ అర్చకుడు శివ స్వాముల పూజలో పాల్గొని మంత్రోచ్చారణతో పూజలు చేయడం జరిగింది. అలాగే ఖానాపురం నుండి వంద మంది మహిళలు పాల్గొని పూజను విజయవంతం చేశారు. అయ్యప్ప స్వాములు శబరీకి పయనం అవ్వడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాముల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్వాములు తూడికోటి, పొనుగొటి యుగంధర్, పోలోజు రమేష్, తౌడోజు రాము, చేరాల కనుక చారి, మహేందర్, యుగంధర్ , వంచ శ్రీను, దేవులపల్లి రామకృష్ణ, తూడి కుమార్, సంక్రాంతి సురేష్, దేవినేని శ్రీను మరియు కుందన పెల్లి సుధాకర్, ఉప్పు కిరణ్, అవుడోజు గౌతమ్, కుందన పెల్లి శైలజ, తరాల శ్రీను, ఉప్పు చంద్రయ్య మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వాముల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు.

# ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్‌లు ఎస్బిటిసి నిబంధనలు పాటించాలి

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనాలకోట రామారావు**
- **రక్తదాన శిబిరాలు నిర్వహించినప్పుడు 30% రక్తాన్ని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు కు ఇవ్వాలి**






**ఖమ్మం ప్రతినిధి, జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ లు ఎస్బిటిసి నిబంధనలు తప్పకుండా పాటించాలని, రక్తదాన శిబిరాలు నిర్వహించినపుడు ముందస్తు సమాచారం ఇవ్వాలని, రక్తదాన శిబిరాలు నిర్వహించినప్పుడు 30శాతం రక్తాన్ని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు కు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనాలకోట రామారావు అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ప్రేరణ మీటింగ్ హాల్లో ప్రభుత్వ, ప్రైవేటు బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. రామారావు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ... ప్రైవేట్ బ్లడ్ బ్యాంకులందరూ బ్లడ్ బ్యాంకులు రక్తదాన శిబిరాలు నిర్వహించినప్పుడు 30% రక్తాన్ని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు కి తప్పకుండా ఇవ్వాలని, ఎస్బిటిసి గైడ్లైన్స్ తప్పకుండా పాటించాలని, రక్తదాన శిబిరాలు నిర్వహించినపుడు ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేసినపుడు హెచ్ఐవి, సిఫిలిస్, హెపిటైటిస్-బి పాజిటివ్ వచ్చిన కేసులను ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐసిటిసి డిఎస్ఆర్సి సెంటర్లకు రిఫర్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి (ఎయిడ్స్ అండ్ లేపరసి)డాక్టర్ బి. చందు నాయక్ మాట్లాడుతూ.. బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు అందరూ బ్లడ్ గ్రూప్ వారీగా రక్త నిల్వలను బ్లడ్ బ్యాంక్ రిసెప్షన్ లో ప్రదర్శించాలని, అలాగే బ్లడ్ కాంపోనెంట్ రేట్లను కూడా ప్రదర్శించాలని తెలియజేశారు. స్వచ్ఛంద రక్త దానాన్ని ప్రోత్సహించాలని, పాటించాలని తెలియజేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తరచూ బ్లడ్ బ్యాంక్ లను తనిఖీ చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో డెమో సుబ్రహ్మణ్యం, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్ డిపిఎమ్ఎన్ స్వప్న మాధురి, సిబ్బంది నాగయ్య, మెహమూద్ అలీ, వీరయ్య, ప్రభుత్వ, ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో లక్ష్మి నరసింహా స్వామి వరపూజ మహోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- **మల్లూరులో జనవరి 15న జరగనున్న మహోత్సవానికి ఘన ఆహ్వానం**



**ములుగు జిల్లా, జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):**ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానంలో ఈ నెల జనవరి 15న నిర్వహించనున్న లక్ష్మి నరసింహ స్వామి వరపూజ మహోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క,ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్,జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి కలిసి వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూమల్లూరు శ్రీ హేమాచల లక్ష్మి నరసింహ స్వామి వరపూజ మహోత్సవం భక్తుల ఆకాంక్షలు నెరవేర్చే మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ మహోత్సవానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్. మహేష్,రికార్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ,అర్చకులు రాజశేఖర్ శర్మ,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.వరపూజ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయడానికి ఆలయ యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఏటూరు నాగారంలో ఆదివాసీ అర్ధనారీశ్వరుల జాతర మహాసంబరం

- **ఆకుల వారి గణపురం, కొమరం భీమ్ కాలనీలో సమ్మక్కసారక్క తల్లుల ప్రతిష్ఠభక్తి, సమానత్వం, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన జాతర**



**ములుగు జిల్లా, జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని ఆకుల వారి గణపురం, కొమరం భీమ్ కాలనీలో ఆదివాసీ అర్ధనారీశ్వరులుగా గుర్తింపు పొందిన ట్రాన్స్‌జెండర్ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతర సంబరం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన సమ్మక్కసారక్క తల్లులను ప్రత్యేకంగా నిలుపుకుని సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించడం ఈ జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఆదివాసీ అర్ధనారీశ్వరులు సంప్రదాయ వస్త్రధారణలో, పసుపుకుంకుమలతో, కలశాలు, నైవేద్యాలతో సమ్మక్క సారక్క తల్లులకు ప్రత్యేక పూజలు, దీపారాధనలు నిర్వహించారు. దేవతల ఎదుట చేతులు జోడించి ప్రార్థనలు చేయడంతో జాతర ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.సమాజంలో ఎన్నో అవరోధాలు, వివక్షలు ఎదుర్కొంటున్నప్పటికీ, ఆదివాసీ అర్ధనారీశ్వరులు తమ ఆధ్యాత్మిక హక్కులను గౌరవిస్తూ స్వయంగా జాతర నిర్వహించడం ఒక చారిత్రక ఘట్టంగా స్థానికులు అభివర్ణించారు.“దేవుడు అందరిదీడ భక్తికి లింగ భేదం లేదు” అనే సందేశాన్ని ఈ జాతర బలంగా చాటిందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఈసం ఇందు, పాయం జాను, దుగ్గి కృష్ణవేణి, మధ్యల రేణుక, మడప జెస్సి, లహరి ఇంద్రజ, స్వాతి, సుమ తదితర ఆదివాసీ అర్ధనారీశ్వరులు పాల్గొని జాతరను విజయవంతం చేశారు. పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వారికి మద్దతు తెలియజేశారు.సమ్మక్కసారక్క తల్లుల ఆశీస్సులతో నిర్వహించిన ఈ జాతర, మానవత్వం, సమానత్వం, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని స్థానికులు ప్రశంసించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని, సమాజంలో ఉన్న భేదభావాలు పూర్తిగా తొలగిపోవాలని వారు ఆకాంక్షించారు.

# శ్రమ జీవుల హక్కుల కొరకు మార్క్సిజమే ఆయుధం

- **సోషలిజం లక్ష్యంగా విప్లవ కార్యాచరణకు దిక్సూచి**
- **భారత కమ్యూనిస్టు పార్టీలినేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ**
- **రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు: మద్దెల ఎల్లేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**





**హన్మకొండ,జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ మానవాళిని శ్రమ దోపిడీ నుండి విముక్తి కల్పించాలని అంతర్జాతీయ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఏర్పాటు చేసి 200 దేశాలలో కార్మిక వర్గ కమ్యూనిస్టు పార్టీలు ఏర్పాటు చేసి చైనా, క్యూబా, వియత్నాం లాటిన్ అమెరికా, యూరప్ అనేక దేశాలలో రెడ్ ఫ్లాగ్ ప్రభుత్వాలను ఏర్పాటు చేసి రైతు కార్మిక శ్రేయో రాజ్యాలను నేటికీ కొనసాగిస్తున్నది కమ్యూనిస్టు పార్టీలు మాత్రమేనని నేదునూరి జ్యోతి తెలిపారు బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీనియర్ కమ్యూనిస్టు నాయకులు చాడ పుష్పమాల, బట్టు మల్లయ్య, కర్ర రాజిరెడ్డి నారాయణ గిరి గ్రామం లొ వక్కల ధర్మా రెడ్డి వసంత లను శాలువాలతో సన్మానించారు. అనంతరం నేదునూరి జ్యోతి మాట్లాడుతూ ఇండియాలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రైతు కార్మిక శ్రమజీవుల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడినారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని సెక్యులరిజాన్ని భారత రాజ్యాంగాన్ని పరి రక్షించుకుంటూ సోషలిజం నిర్మాణం కోసం సిపిఐ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. మోడీ ఫాసిస్ట్ విధానాలతో ప్రశ్నిస్తే నక్సలైట్ అని ఎదిరిస్తే తీవ్రవాదని అప్రకటితో ఎమర్జెన్సీని కొనసాగిస్తూన్నారని ధ్వజమెత్తినారు ఈనెల 18న ఖమ్మం లో సిపిఐ శత వార్షికోత్సవ ఉత్సవాల ముగింపు సభలో 45 దేశాల ప్రతినిధులు వామ పక్ష పార్టీల నాయకులు లౌకిక పార్టీ నేతలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారని ఈ సభకు లక్షలాది మంది పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి, మునిగాల బిక్షపతి, ధర్మసాగర్ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్ , వల్లపు సారయ్య, సింగాపురం కొమురయ్య, బండి రత్తమ్మ, కొట్టె లింగయ్య, గొట్టేముక్కుల చంద్రయ్య, అప్పల చంద్రమౌళి, కర్ర రాజిరెడ్డి, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో నూకలు చల్లి కలుపు నివారించవచ్చు







### ప్రముఖ రైతు శాస్త్రవేత్త పద్మశ్రీ పురస్కార గ్రహీత చింతల వెంకటరెడ్డి నూతన ఆవిష్కరణలు

### కలుపు నివారణే కాకుండా మంచి దిగుబడి కూడా వస్తుంది

### రైతులు రసాయనాలు వీడి సేంద్రియ పద్ధతిలోకి రావాలి

**తొర్రూరు ప్రతినిధి,జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులకు ముందుగా నా పరిచయం. చిన్నప్పటినుండి నేను వ్యవసాయంలో ఆరితేరిన వారినే. నేను చేసే వ్యవసాయం పూర్తిగా సేంద్రియ పద్ధతిలోనే ఉంటుంది. మహారాష్ట్రలోని విదర్భ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ విధానం. నా పేరు తిరునహరి మనోహర స్వామి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాసిపేట మండలం ,దేవాపూర్ లో 1982 నుండి 2021 వరకు అక్కడే ఉండడం జరిగింది. రైతు శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ వారి శిక్షణ తరగతులలో గుంటూరు లో ఒకసారి, కరీంనగర్ లో రెండుసార్లు రైతు శిక్షణ సదస్సులలో పాల్గొని సర్టిఫికెట్ ను పొందాను. ఆదిలాబాద్ జిల్లా కాసిపేట మండలం లో 19 సంవత్సరాలు ఆంధ్రప్రభ విలేకరిగా గతంలో చేయటం జరిగింది .మంచిర్యాల జిల్లాలోనీ రెబ్బన, హాజీపూర్, కాసిపేట మండలాలలో సేంద్రియ వ్యవసాయం చేసి ఎందరో ప్రముఖులచే మన్ననలు పొందాను. మంచిర్యాల జిల్లా కలెక్టర్ భారతి హోళీ కేరి సేంద్రియ వ్యవసాయంపై రైతులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు నాతో కలిపి 29 మంది రైతులను బెల్లంపల్లి డివిజన్ నుండి ప్రత్యేక బస్సులో హార్టికల్చర్ వారి ఆధ్వర్యంలో 8 రోజులు యూపీ, ఎంపీ ,పండ్ల తోటల సాగు విధానం ,కూరగాయ పంటలు ,వరి సేంద్రియ పద్ధతిలో పండించడానికి శిక్షణ కొరకు జిల్లా కలెక్టర్ పంపించారు. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ డివిజన్లోని గుర్తూర్ గ్రామ నివాసిని ఇక్కడ కూడా సేంద్రియ పద్ధతిలోనే కూరగాయలు పండించడం జరిగింది. నూకలు చల్లితే కలుపు నివారణ ఎలా తెలుసుకుందాం. ంతర్జాతీయ ప్రఖ్యాతి పొందిన ప్రముఖ రైతు శాస్త్రవేత్త చింతల వెంకటరెడ్డి ఇటీవల సేంద్రియ రైతులకు ఉపయోగపడే రెండు ఆవిష్కరణను ప్రకటించారు. అవేమిటో ఒకసారి తెలుసుకుందాం వారు తెలిపిన వివరాలను రైతులకు అందించడం జరుగుతుంది. ద్రాక్ష ,వరి తదితర పంటలలో మట్టిని ఎరువుగా, పురుగుమందులుగా వాడటం డి 3, డి 12 విటమిన్లతో కూడిన వరి ధాన్యాన్ని పండించటం వంటి అనేక ఆవిష్కరణను రైతు లోకానికి అందించిన ఆయన గత 20 ఏళ్లలో అనేక అంతర్జాతీయ పేటెంట్లు పొందారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ నుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు ద్రాక్ష, వరి తదితర పంటలు సాగులో రికార్డు ఉత్పాదకత పొందిన చరిత్ర గల ఆయన పొలాన్ని హరిత విప్లవ పితామహుడు నార్మల్ బోర్లాంగ్ సైతం గతంలో సందర్శించారు.భారత ప్రభుత్వం ఐదేళ్ల క్రితమే పద్మశ్రీ పురస్కారంతో ఆయనను గౌరవించింది ప్రధాని నరేంద్ర మోడీ మంకీ బాతులో చింతల వెంకటరెడ్డి ఆవిష్కరణ ప్రత్యేకంగా ప్రశంసించారు తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది దక్షిణాది రాష్ట్రాల రైతాంగానికి చింతల ఆవిష్కరణలు చిరపరిచి విధితమే హైదరాబాద్ అల్వాల్ నివాసేన చింతల వెంకటరెడ్డి తన తాజా ఆవిష్కరణను రైతులతో పంచుకున్నారు ఆయన మాటల్లోనే చదవండి.పూర్తిగా సేంద్రియ పద్ధతిలో సాగుచేసే వరి పొలంలో 20, 25 ఏళ్లుగా భూమి లోపల మట్టి, భూమిపై మట్టిని ఎరువుగా పురుగుమందుగా వాడుతున్నారు. వీటితోపాటు జనుము, జీలుగా ఆ తర్వాత ఆముదం చెక్క వేయటం గోధుమ, సోయా మొలకల ద్రావణం చల్లుతూ వస్తున్నారు. కొత్తగా నేర్చుకోవడం నూకలను వరి పంటలో చల్లడం వల్ల కలుపు నివారణ జరగటంతో పాటు పోషకాల లోపం తీరిపోయింది అన్నారు దమ్ము చేసి ఆర్ఎన్ఆర్ 1508 రకం వరి నారు మొక్కల్ని నాటడం నాట్ వేసిన వెంటనే ఎకరానికి మూడు క్వింటాళ్ల ఆముదం పిండి చల్లారు 10, 15 రోజుల్లో ఆముదం పిండిని మరో రోజుగా వేయాల్సి ఉందన్నారు కానీ కుదరలేదని పేర్కొన్నారు .నాటు వేసిన 40 రోజుల తర్వాత నత్రజని కొరతతో వారిపై వెరిఫికేషన్ ఈ దశల్లో ఇంట్లో ఉన్న వారిని అనుకోకుండా పొలంలో చల్లాను కార్యక్రమం 50 కిలోల పొటాష్.మట్టిని వరి బియ్యం నూకలు చల్లిన పది రోజుల్లోనే పంట ఎరుపు నుండి పచ్చటి రంగులోకి మారింది .నూకలు వేసినందుకు వరి పొలం 10 రోజుల్లోనే పచ్చబడింది వానపాములు వృద్ధి చెంది మంచి ఫలితాలు కనిపించింది అన్నారు .దీంతో మిగతా రెండుమడులు కూడా అలానే నూకల చల్ల అయితే నిజానికి వరి నాటు వేసిన మరునాడు ఎకరానికి 100 కిలోల వరి నూకలు ,20 రోజుల తర్వాత మరో 100 కిలోల వరి నూకలు చల్లితే వరి ఏపుగా పెరుగుతుంది ,నెలలో సూక్ష్మజీవులు సమృద్ధిగా వృద్ధి చెందుతాయి కలుపు రాదు. (విటమిన్ డి3 ఈ సాంకేతిక పై వెంకట్ రెడ్డి పేటెంట్ ఉంది) విటమిలతో కూడిన వరి ధాన్యం పండించడానికి వరి పంట కంకి పోసుకుని దిశలో మొక్కజొన్న 50 కిలోలు, సోయా 50 కిలోలు బరకగా ఆడించిపిండి పట్టించి పొలంలో నూకలకు ముందే చల్లాం వరి పొలంలో ఒకసారి గడ్డి తీశాం. ఆ తర్వాత ఎకరానికి 100 కిలోల చొప్పున నూకలను చల్లిన తర్వాత వరి కోతలు అయ్యేవరకు కూడా పొలంలో గడ్డి పోచ కూడా మొలవలేదు. నేల బాగా గుల్లబారింది మోలీ తెగులు సహా ఎటువంటి చీడపీడలు రాలేదు. ఎకరానికి 35 బస్తాలు 75 కిలోలు దాన్యం దిగుబడి వచ్చింది నా పొలంలో ఫలితం వచ్చినప్పుడు అందరి రైతులు పొలంలో కూడా వస్తుందని అనుకుంటున్నాం. వరిలో అధిక పీక పొందటానికి నాటిన పది రోజులకు ,20 రోజులకు ఎకరానికి రెండు కిలోల గోధుమలు, కిలో సోయా ,కిలో బియ్యం నూకల పిండిని ,రెండు వందల నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు సేంద్రియ పద్ధతిలో చేసుకునే రైతులు ఈ పద్ధతి తెలుసుకోవాలని పేర్కొన్నారు.మరికొన్ని విషయాలతో మరో రోజు కలుసుకుందాం. తిరునహరి మనోహర్ స్వామి. పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ 8186872002 సేంద్రియ పద్ధతిలో కూరగాయలు పండించుకునే వారికి సలహాలు సూచనలు ఇవ్వబడును మీ ఇంటి పంటను కేంద్రీయ పద్ధతిలో పండించి ఆరోగ్యంగా ఉండాలని కోరుతున్నాం.



# జగిత్యాల ఎంఐఎం జిల్లా అధ్యక్షుడిగా లియాఖత్ అలీ మొహాసీన్, పట్టణ అధ్యక్షుడుగా సుమేరొద్దీన్ ఆజాద్ ఎన్నిక

### జగిత్యాల జిల్లాలో ఎంఐఎం పార్టీ బలోపేతం కోసం నూతన కమిటీ కృషి చేయాలి

### ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపు




**జగిత్యాల జనవరి 7(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఎంఐఎం పార్టీ అర్బన్ రూరల్ ప్రాంతాలలో బలోపేతం దిశగా అలుపెరగకుండా జిల్లా, పట్టణ కమిటీలు కలిసికట్టుగా కృషి చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ దిశా నిర్దేశం చేశారు. బుధవారం పార్టీ అధ్యక్షుడు హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, ఆదేశాల మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి యాసర్ అర్ఫాత్ సూచనల మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ జగిత్యాల లో పర్యటించారు. జగిత్యాల పట్టణంలోని రాయల్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జగిత్యాల జిల్లా జగిత్యాల పట్టణ ఎంఐఎం పార్టీ నూతన కమిటీలను గులాం అహ్మద్ హుస్సేన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ధర్మపురి మున్సిపాలిటీలో ఎక్కువ స్థానాలు ఎంఐఎం పార్టీ అభ్యర్థులు గెలుపొందేలా ప్రణాళిక బద్ధంగా ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నూతన కమిటీ పని చేస్తుందన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రతి ఒక్కరూ ఆయన సోషల్ మీడియాలో ఇచ్చే పిలుపును లక్ష్యంగా చేసుకొని పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఎనిమిది నుంచి పది స్థానాలు జగిత్యాలలో గెలిపిస్తే జగిత్యాల మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ ను కైవసం చేసుకుంటామన్నారు. జిల్లా కమిటీ పట్టణ కమిటీలు అనుసంధానమవుతూ పరస్పర అవగాహనతో పార్టీని రాబోయే రోజుల్లో మరింత ముందుకు తీస్తుళ్లాలని కోరారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా లియాఖత్ అలీ మొహసిన్, ప్రధాన కార్యదర్శిగా మాజీ కౌన్సిలర్ రజియోద్దీన్, ఉపాధ్యక్షులుగా ఆదిల్ పటేల్, అబ్దుల్ బాసిత్, అఫ్రోజ్, జాయింట్ సెక్రటరీలుగా ఇక్రమ్ హుస్సేన్, నజీముల్లా ఫహీం, హాఫిజ్ శంషుద్దీన్, ఆమీర్ యమాని, అఫ్జల్ మొహియుద్దీన్, మహమ్మద్ జాకీర్ అలీ, అబ్దుల్ గఫ్ఫార్ చాంద్, కోశాధికారిగా అబ్దుల్ సాజిద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా అబ్దుల్ రహమాన్, తౌహిద్ అలీ, మొహసీన్ బేగ్, మాజీద్ నద్వి, అబ్రార్ షరీఫ్, సయ్యద్ హసన్, అబ్దుల్ రహీం, కే సురేష్, మహమ్మద్ తబ్రేజ్, సాదక్ అలీ, లీగల్ అడ్వైసర్లుగా మహమ్మద్ ఇమ్రాన్ అడ్వకేట్, అబ్దుల్ రషీద్, సోషల్ మీడియా మోసిఖ్, షేక్ మజార్ సులేమాన్, శహబాజ్ లను నియమించారు. జగిత్యాల పట్టణ ఎంఐఎం అధ్యక్షుడిగా సుమీరుద్దీన్ ఆజాద్, ప్రధాన కార్యదర్శిగా రాజా అమిరుద్దీన్ నోమన్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ షరీఫ్ కోశాధికారిగా హాఫీజ్ అసద్, జాయింట్ సెక్రటరీలుగా వాజిద్, తౌసీఫ్, అలిముద్దిన్, ఇలియాస్ అలీ, ఫయాజ్ అలీ, నవాజ్, షేక్ ఇర్ఫాన్, ఇక్రాముద్దీన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సల్మాన్, షోయబ్, జునేద్, ఆమీర్, అజ్మత్,ఆర్షద్, సాబీర్, అనిస్, సమీర్, లీగల్ అడ్వైజర్లు గా మహమ్మద్ ఖలీల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి గులాం అహ్మద్ హుస్సేన్ శుభాకాంక్షలు తెలిపారు.

## తల్లాడ సర్పంచి పెరిక నాగేశ్వరరావును సన్మానించిన కేటీఆర్



**తల్లాడ,జనవరి 7 (పిసి డబ్ల్యూ న్యూస్) :**మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సన్మానించారు. బుధవారం ఖమ్మంలో జిల్లాలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ తల్లాడ మేజర్ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి తో పాటు మండలంలో బీఆర్ఎస్ సర్పంచులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో తల్లాడ మండల సర్పంచులు కార్యక్రమానికి హాజరై ఆయన చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, దగ్గుల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని

### మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై ఎన్నికల సంఘం కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం ప్రతినిధి, జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షంచగా, ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ జిల్లాల వారీగా ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షంచి మాట్లాడుతూ.. ఈ నెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతో పాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని తెలిపారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు, ఫిర్యాదులను క్షత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. 2025 సంవత్సరం సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15వ తేదీన విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1వ తేదీన విడుదల చేశామని తెలిపారు. అవసరమున్న అన్నిచోట్లా వెబ్ కాస్టింగ్ కు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలో ఓటర్ జాబితా లపై 192 అభ్యంతరాలు రాగా, ఇప్పటికి 129 అభ్యంతరాలను పరిష్కరించినట్లు, మిగులు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించ నున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఉన్న సిబ్బంది డాటాను మునిసిపల్ ఎన్నికల లోను తీసుకోనున్నట్లు అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మున్సిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్, నర్సింహా, రామచందర్ రావు, అధికారులు, పాల్గొన్నారు.

# హుజూరాబాద్, జమ్మికుంట ప్రజలారా: మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగించండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం.

- ఎయిర్ పోర్ట్ తరహాలో జమ్మికుంట రైల్వే స్టేషన్ ను ఆధునీకరిస్తాం
- ప్రత్యేక భవన సముదాయాన్ని నిర్మించి అద్దె కుటుంబాల బాధలను తొలగిస్తాం
- నాయిని చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం
- జమ్మికుంట కాలేజీ స్టేడియానికి రూ.6.5 కోట్ల నిధుల మంజూరయ్యాయి
- అతి త్వరలోనే టెండర్ ప్రాసెస్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తాం
- రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదు...
- కేంద్ర నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు.
- జమ్మికుంట డిగ్రీ కాలేజీలో సింథటిక్ స్టేడియం నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి.
- అధికారులు, కాలేజీ సిబ్బందితో సమావేశమైన బండి సంజయ్.







**జమ్మికుంట,జనవరి07(పీసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగిస్తే... అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలకు విజప్తి చేశారు. రాష్ట్రంలో, ఆయా మున్సిపాలిటీలల్లో బీజేపీ అధికారంలో లేకపోయినప్పటికీ.. కేంద్రం నుండి ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అమ్రుత్ పథకంలో చేర్చి కరీంనగర్ తరహాలో ఆధునీకరించబోతున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జమ్మికుంట డిగ్రీ అండ్ పీజీ కాలేజీ స్థలంలో సింథటిక్ స్టేడియం నిర్మాణానికి రూ. 6.5 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్థానిక ఆర్డీవో, తహిసిల్దార్ తో కలిసి కాలేజీ స్థలాన్ని పరిశీలించారు. సింథటిక్ స్టేడియం నిర్మాణానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందితో సమావేశమయ్యారు. వారి సూచనలను తీసుకున్నారు. కాలేజీలోని కొంత స్థలం కబ్జాకు గురైందని, ఆ స్థలాన్ని తిరిగి కాలేజీకి అప్పగించాలని కోరారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక నేతలు ఆకుల రాజేందర్, రఘు తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు ముఖ్యాంశాలు...జమ్మికుంటలో స్టేడియం నిర్మించాలని గతంలో అనేక ప్రతిపాదనలు వచ్చాయి. వీటిని కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయను కలిసి ఆ ప్రతిపాదనలు అందజేశారు. రూ. 6.50 కోట్లు మంజూరు చేశారు. అవసరమైతే మరిన్ని నిధులు తెచ్చి స్టేడియం నిర్మిస్తాం. మోదీ ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా మోదీ ప్రభుత్వం కాగితాలకే పరిమితం కాదు. వెంటనే టెండర్ ప్రాసెస్ స్టార్ట్ చేసి పనులు ప్రారంభిస్తాం. అట్లాగే కాలేజీకి సంబంధించి కొంత స్థలాన్ని కబ్జా చేశారని ఫిర్యాదులు వచ్చాయి. కబ్జాలకు నేను పూర్తి వ్యతిరేకం. ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తుల స్థలాల జోలికి వస్తే ఉక్కుపాదం మోపుతాం. గతంలో కరీంనగర్ లో ఇలాగే కొందరు చేస్తే పోలీసులు ఏ విధంగా వ్యవహరించారో మీకు తెలుసు. జమ్మికుంటలోనూ కబ్జాలపై చర్యలు తప్పువు. ప్రభుత్వ కాలేజీ స్థలాన్ని కాపాడతా.హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో ఛైర్మన్ బీజేపీ కాదు. రాష్ట్రంలో అధికారంలో లేము. అయినా కేంద్ర మంత్రిగా జమ్మికుంటతోపాటు హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో క్రుషి చేస్తున్నా. ఇటీవల జమ్మికుంటతోపాటు హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ. 3 కోట్ల విలువైన మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందజేసినం. వీటితోపాటు నియోజకవర్గంలో అనేక కుల సంఘాలకు, గుడి కోసం, బడి కోసం నిధులిచ్చాం. ఈజీఎస్ పేరుతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినం. జమ్మికుంట పేరుకే మున్సిపాలిటీ.. కానీ అభివృద్ధి లేదు. వర్షాలొస్తే మునిగిపోయే కాలనీలు చాలా ఉన్నాయి. అభివృద్ధికి సహకరించే వారు లేరు. ప్రతిపాదనలు పంపే వారు కూడా లేని పరిస్థితి. అందుకే కోరుతున్నా. జమ్మికుంట మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా.మీవల్లే నేను ఎంపీగా గెలిచినం. మోదీగారు నన్ను కేంద్ర మంత్రిని చేశారు. ఈ పదవి ద్వారా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా. కరీంనగర్ తరహాలో జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అమ్రుత్ పథకంలో చేర్చి ఎయిర్ పోర్టు తరహాలో తీర్చిదిద్దుతా.జమ్మికుంట మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే నాయిని చెరువును పర్యాటక ప్రాంతంగా మారుస్తా. బోటింగ్, పార్క్ సౌకర్యం కల్పించడంతోపాటు అహ్లాదకరంగా తీర్చిదిద్దుతా. ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి. ఎవరికి మున్సిపాలిటీని అప్పగిస్తే అభివృద్ధి చేస్తారో కేంద్రం నుండి నిధులు ఎవరు తీసుకొస్తారో ఆలోచించాలి. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదు. ఇప్పటి వరకు పైసా ఇయ్యలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లేసి గెలిపిస్తే ఒరిగేదేమీ ఉండదు. కిరాయిదారుల కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే యజమానులు వాళ్లను ఇంట్లోకి రానివ్వడం లేదు. దీంతో వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవోతో మాట్లాడతా. వాళ్లు స్థలం ఇస్తే ఎంపీ నిధులతో భవన సముదాయాన్ని నిర్మించి బాధిత కుటుంబాలను ఆదుకుంటాం.

## ప్యానల్ ఇన్‌స్పెక్షన్ బృందం పరిశీలన






**హన్మకొండ,జనవరి07(పీసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా స్థాయి ప్యానల్ ఇన్‌స్పెక్షన్ బృందం సమగ్రంగా నిర్వహించింది. ఈ పరిశీలనలో పాఠశాల విద్యా ప్రమాణాలు, బోధన విధానాలు, విద్యార్థుల అభ్యాస స్థాయి, తరగతి గది కార్యకలాపాలు మరియు అకాడమిక్ రికార్డులను అధికారులు పరిశీలించారు.పరిశీలన సందర్భంగా తరగతుల్లో జరుగుతున్న బోధనను ప్రత్యక్షంగా గమనించిన అధికారులు, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధన విధానాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ వినియోగం, విద్యార్థుల భాగస్వామ్యం తదితర అంశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థుల అభ్యాస లోటును తగ్గించేందుకు పాఠశాలలో చేపడుతున్న రిమీడియల్ టీచింగ్, అదనపు తరగతులు మరియు పునశ్చరణ కార్య క్రమాలను ప్రశంసించారు.అలాగే, పాఠశాలలో అకాడమిక్ అభివృద్ధిని మరింత పెంపొందించేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకత్వాన్ని పరిశీలన బృందం అందించింది. ఆ సూచనలను పూర్తిగా అమలు చేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం హామీ ఇచ్చారు.ఈ ప్యానల్ ఇన్‌స్పెక్షన్ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ వేణు ఆనంద్ పాఠశాల హెడ్‌మాస్టర్ రమాదేవి సబ్జెక్ట్ వైస్ ఇన్స్పెక్షన్ టీం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్ట్రోక్‌ను నిర్లక్ష్యం చేస్తే శాశ్వత అంగవైకల్యం

- మొదటి నాలుగున్నర గంటలే ప్రధానం
- మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు



**హన్మకొండ,జనవరి07(పీసిడబ్ల్యూ న్యూస్):** మెదడు సంబంధిత పక్షవాతం (స్ట్రోక్) అత్యంత ప్రమాదకరమైన వైద్య అత్యవసర పరిస్థితి అని, దీనిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం లేదా శాశ్వత అంగవైకల్యం కలగవచ్చని వరంగల్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు హెచ్చరించారు. స్ట్రోక్ లక్షణాలు కనిపించిన వెంటనే 'గోల్డెన్ అవర్'లో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడటంతో పాటు పూర్తి ఆరోగ్యానికి అవకాశాలు మెరుగు పడతాయని తెలిపారు. స్ట్రోక్ బాధితులకు వేగవంతమైన మరియు సమగ్ర వైద్యం అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్‌లో 24 గంటల అత్యవసర విభాగం, ప్రత్యేక న్యూరాలజీ బృందం, అధునాతన డయాగ్నస్టిక్ సదుపాయాలు అందుబాటులో ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు.డా. ప్రియాంక, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ మాట్లాడుతూ "స్ట్రోక్ చికిత్సలో టైం ఇస్ బ్రెయిన్ అనే సూత్రం అత్యంత ముఖ్యమైనది. మెదడుకు రక్తప్రసరణ నిలిచిన ప్రతి నిమిషం లక్షలాది మెదడు కణాలు నశిస్తాయి. అందుకే లక్షణాలు ప్రారంభమైన తొలి 4.5 గంటల 'గోల్డెన్ అవర్'లో ఆసుపత్రికి చేర్చడం అత్యవసరం. మెడికవర్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక థ్రోంబోలిసిస్ చికిత్స ద్వారా రక్తపు గడ్డలను కరిగించి, శాశ్వత అంగవైకల్యం రాకుండా రోగిని రక్షించ గలుగుతున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్‌డా. దినేష్, డా. ప్రియాంక , డా. దీపక్ , డా. దినేష్ , డా. శుశాంత్ , డా. అనిత డి ఎం ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## సమృద్ధిగా అందుబాటులో యూరియా నిల్వలు

- అందుబాటులో 10,345 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్
- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో యాసంగి సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 10 వేల 345 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. ఇందులో 83 పిఏసిఎస్ కేంద్రాల్లో 1169.10 మెట్రిక్ టన్నులు, 100 ప్రయివేటు షాపుల్లో 525.70 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. ఇప్పటి వరకు రైతులకు 28 వేల 128 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగరేణి ఉద్యోగాల కుదింపు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి

### ఏఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ డిమాండ్.

**హన్మకొండ,జనవరి07(పీసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న సింగరేణి సమస్యల ను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏమి మాట్లాడక ఏం సమాధానం ఇవ్వలేకపోయింది, సింగరేణి సంస్థ వెంటనే పరిష్కరించాలని ఏఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థల్లో గత కొన్ని దశాబ్దాల నుండి 1996లో లక్ష ఇరవై వేల ఉద్యోగాలు ఉంటే ఇప్పుడున్న పరిస్థితి 2026 లో 36 వేలకు కుదించడం జరిగింది. 80 వేల మంది కార్మికుల జీవితాలను వీధిన పడ్డాయి. వారికి పెన్షన్ మరియు వైద్య సదు కార్యాలు పెరగడం లేదు మెరుగు పరచడం లేదు. వేలాది మందికి తమ పేర్లను మార్చుకునే అవకాశం కల్పించడంలో యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని ఎన్నోసార్లు ఉద్యోగుల తొలగింపు సమస్యను యజమాన్యం దృష్టికి తీసుకొచ్చినప్పటికీ దాటవేత ధోరణి అవలంబిస్తూ ఎప్పటి కప్పుడు విషయాలను పక్కదారి పట్టిస్తుందని తండ్రి ఉద్యోగాలు రాక. ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించక కఓటుంబాల పోషణ గడవక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గత _సిఆర్ ప్రభుత్వం ఉద్యోగాల కుదింపు ప్రక్రియ పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పరిష్కరించ లేకపోయింది ఎన్నికలకు ముందు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం. ఉద్యోగాల ప్రక్రియను పరిష్కరిస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు పరిష్కరించలేకపోయిందిబాధిత కుటుంబాలు శాంతియుతంగా సింగరేణి వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తూ సింగరేణి ఏరియాల అధికారులకు మరియు కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాల నాయకులకు మారుపేర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అయినా ప్రయోజనం లేకపోవడంతో మా తండ్రి ఉద్యోగాలు మాకు రావని మనస్థాపానికి గురై ఇద్దరు యువకులు చనిపోవడం జరిగింది. అయినా పరిష్కారం లేకపోయింది ఇప్పటికైనా హామీ ఇచ్చి గెలిచినగ సంఘాలు సింగరేణి యాజమాన్యం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మానవత్వ కోణంలో ఆలోచించి ఉద్యోగాల తొలగింపు వలన బాధిత కుటుంబాలను ఆత్మహత్యల నుండి కాపాడాలని వెంటనే సింగరేణి ఉద్యోగుల పరిష్కరించాలని ఏఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.



# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు: ఇన్స్పెక్టర్ శ్రీహరి




**సత్తుపల్లి, జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కోడి పందేలు నిర్వహించిన, ఇసుక అక్రమ రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, పేకాట జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో సత్తుపల్లిలో కోడి పందేలు, జూదం నిర్వహించిన వారిని, అదేవిదంగా ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారికీ కౌన్సిలింగ్ నిర్వహించి తహసిల్దార్ ఎదుట 17 మందిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని చైనా మాంజాను విక్రయించే దుకాణాలు, గోదాంలు, మార్కెట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక పక్షులు, పశువులు, ప్రజలు, ముఖ్యంగా బైక్లపై ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. చైనా మాంజాను విక్రయించడం, కొనుగోలు చేయడం పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం నేరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే జైలు శిక్షతో పాటు రూ.10 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు.

# మౌంట్ ఎవరెస్ట్ శిఖర అధిరోహణకు ఆర్థిక సహాయం కోరుతూ ముఖ్యమంత్రిని కలిసిన బర్మావత్ మోతికుమార్

**సత్తుపల్లి, జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :**హైదరాబాద్ లో ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ సహాయ సహకారాలతో బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అథ్లెట్ మౌంటెనియర్ బర్మావత్ మోతికుమార్ ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్ట్ను అధిరోహించేందుకు అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని కోరుతూ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోతికుమార్ తన జీవిత నేపథ్యాన్ని, కఠిన పరిస్థితుల్లో సాగుతున్న తన ప్రయాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన మోతికుమార్ తల్లిదండ్రులు పండ్ల విక్రయంతో జీవనం కొనసాగిస్తున్నారని, స్వంత నివాస గృహం కూడా లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ అనేక అడ్డంకులను అధిగమిస్తూ పర్వతారోహణ రంగంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయన ఆఫ్రికా ఖండంలో అత్యున్నత శిఖరం మౌంట్ కిలిమంజారో 5,895



మీటర్లు, యూరప్ ఖండంలో అత్యున్నత శిఖరం మౌంట్ ఎల్బ్రస్ 5,642 మీటర్లు ను విజయవంతంగా అధిరోహించినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్ట్ 8,849 మీటర్లు ను అధిరోహించడమే తన జీవిత లక్ష్యమని తెలిపారు. ఈ ఘనత ద్వారా తెలంగాణ రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు రాష్ట్రంలోని నిరుపేద యువతకు స్ఫూర్తిగా నిలవాలనే ఆశయంతో ఈ సాహస యాత్రను చేపడుతున్నట్లు మోతికుమార్ వెల్లడించారు. మోతికుమార్ విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన సహకారం అందించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి కూడా పాల్గొని మోతికుమార్ ఎవరెస్ట్ యాత్రకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోతికుమార్ ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు.

# సత్తుపల్లిని జిల్లాగా ఏర్పాటు చేయాలి

## హైదరాబాద్ ముఖ్య మంత్రి నివాసంలో ఎమ్మెల్యే దంపతుల వినతి



**సత్తుపల్లి, జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి ని నూతన జిల్లా గా ఏర్పాటు చెయ్యాలి అని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ మాట్లాడుతూ హైదరాబాద్ నందు ముఖ్యమంత్రి నివాస గృహంలో వారిని కలుసుకొని సత్తుపల్లి నీ జిల్లా కేంద్ర ఏర్పాటు చేయాలని అభ్యర్థించడం జరిగిందని అన్నారు. సత్తుపల్లి అభివృద్ధి కొరకు పలు విషయాలు మాట్లాడశీతో వారు సానుకూలంగా స్పందించారనీ తెలిపారు.

# వున్నశీ బ్రహ్మయ్యను పరామర్శించిన కేటీఆర్, కందాళ





**పాలేరు, జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నేలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నశీ బ్రహ్మయ్య మాతృమూర్తి అచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా.. బుధవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి బ్రహ్మయ్య నివాసానికి విచ్చేసి, అచ్చమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి : అజారుద్దీన్






**రాజీవ్ గాంధీని దేశం ఎప్పటికీ మర్చిపోదు: మహేష్ కుమార్ గౌడ్**

**క్రీడాకారులు దేశానికి వెన్నెముక: హనుమంతరావు**

**రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్తుంది**

**అంబర్ పేట జనవరి 07(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు తీస్తుళ్తుందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.హైదరాబాద్ అంబర్ పేట లోని వాటర్ వర్క్ గ్రౌండ్స్ లో పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ అండర్ 19 లీగ్ టి 20 క్రికెట్ ఛాంపియన్షిప్ 2026 ప్రారంభోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మైనార్టీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ లు ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడల పోటీలకు దేశవ్యాప్తంగా 11 జట్టులు పాల్గొన్నాయి. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి విద్య వైద్యంతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ప్రతి ఏటా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పేరిట ఈ ఛాంపియన్షిప్ లింక్ పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషమని అన్నారు.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చొరవతో దేశంలో టెక్నాలజీ విస్తరించిందని గుర్తు చేశారు.మైనార్టీ శాఖ మంత్రి అజరుద్దీన్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక క్రీడాకారులని క్రీడాకారులు ప్రతిభతో క్రీడల్లో రాణిస్తే రాష్ట్రానికి దేశానికి పేరు ప్రతిష్టలు వస్తాయని, క్రీడలను ఏకాగ్రతతో ఆడితే విజయం సాధ్యమవుతుందని, స్వార్థపూరిత రాజకీయాలు క్రీడల పట్ల చేయవద్దని, క్రీడాకారులను అందరం ప్రోత్సహించాలని, క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారని తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి కృషి అభినందనీయమని ఈ సందర్భంగా అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఎక్కడ చూసినా పిల్లలు మొబైల్ ఫోన్లకు, డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారని, ఆటల పట్ల ఆసక్తి ఉండేలా అవకాశాలు కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో యువత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. యువతను అన్ని రంగాల్లో చేస్తున్న ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈనెల 10వ తారీఖున ఎల్బీ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ కి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేన రెడ్డి, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మైనార్టీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ ఫయీం ఖురేషి,అంబర్ పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ రోహిన్ రెడ్డి, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు మోతే రోహిత్, హైదరాబాద్ క్రికెట్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆది అవినాష్,జనరల్ సెక్రటరీ శంబుల శ్రీకాంత్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు జ్ఞానేశ్వర్ గౌడ్, పులి జగన్, నారాయణస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ యాదవ్,గరిగంటి రమేష్,తోలుపు నూరి కృష్ణ గౌడ్, రామ్మోహన్, లక్ష్మణ్, మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్రటేరియట్లో మంత్రి రాజానర్సింహాను కలసిన ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి, జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :**తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా ను సెక్రటరియేట్ లోని వారి ఛాంబర్ లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ కల్లూరులో ఏర్పాటు చేస్తున్నటువంటి హాస్పటల్స్ ప్రారంభోత్సవం గురించి మాట్లాడటం జరిగిందని, కల్లూరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని తద్వారా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మేలు జరుగుతుదని తెలియజేసినారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని చెప్పడం జరిగిందనీ అన్నారు.

# ముగ్గురు మంత్రులు కమీషన్ల కోసమే పనిచేస్తున్నారు





**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కాకపోయినా.. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కమిషన్ల కోసం పని చేస్తున్నారని విమర్శించారు. ఖమ్మంలో బుధవారం బీఆర్ఎస్ నూతన సర్పంచులు, ఉప సర్పంచుల అభినందనసభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎండగట్టారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కష్టాలు లేవు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే లైన్లలో చెప్పులు కనిపిస్తున్నాయన్నారు. షాపుల్లో లేని యూరియా యాప్లలో ఎలా వస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎగవేతలు, కూల్చివేతలేనన్నారు. కౌలు రైతులకు ఇస్తామన్న డబ్బులు ఇచ్చారా? ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారా? రెండేళ్లలో ఏం అభివృద్ధి జరిగింది? కూల్చివేతలు, ఎగవేతలే కనిపిస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వం అన్నారు. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని కేసీఆర్ పని చేశారన్నారు. ఇప్పుడు ఇదే జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. కనీసం రైతులకు యూరియా ఇప్పించలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. కమీషన్ల కోసమే ఆ ముగ్గురు పని చేసేది అని ఎద్దేవా చేసారు. 30 శాతం ట్యాక్స్ నడిపిస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీలు భద్రంగా పెట్టుకోండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆనాడు ఎన్నికల ప్రచారంలో చెప్పారన్నారు. ఇప్పుడు రెండేళ్లు అయినా గ్యారెంటీలు అమలు కాలేదు. దీనికి.. భట్టి ఏమి సమాధానం చెబుతారు? అని కేటీఆర్ అన్నారు. ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతా రావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్లు దిండిగల రాజేందర్, ఖమర్, మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి, తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మ్రోగిస్తుంది: మహేష్ కుమార్ గౌడ్

● తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని నెంబర్ వన్ రాష్ట్రంగా ముందుకు తీసుకుపోతున్న ముఖ్యమంత్రి ● రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో గ్రేటర్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



**హైదరాబాద్ జనవరి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్, తవిడబోయిన గిరిబాబు ,ఉప్పల్ సర్కిల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సర్వి మురళి గౌడ్, ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్తున్నాడని, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని, కార్యకర్తలతో నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ ని బలోపేతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షమ పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకుల పై ఉన్నదని, ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మే పరిస్థితులు తెలంగాణ రాష్ట్ర ప్రజలు లేరని, తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా నిలుస్తుందని ఈ సందర్భంగా అన్నారు.

# ముస్లింలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

● ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రానున్న ఎన్నికల్లో నామినేటెడ్ పోస్టుల కేటాయింపులో ముస్లిం మైనార్టీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ కోరారు. నగర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ ఆద్వర్యంలో డిసిసి అధ్యక్షునిగా నియమితులైన నూతి సత్యనారాయణను బుదవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ లో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయాల్లో పదవుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మైనార్టీలకు 20 స్థానాలు కేటాయించాలని, రాష్ట్ర, జిల్లా, నగర స్థాయి నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మైనార్టీలకి రాబోయే రోజుల్లో రుణాలు ఇప్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏఏసీ నెంబర్ చోట బాబా, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సయ్యద్ మహమూద్, సయ్యద్ ఫరీద్ ఖాదిరి, మహమ్మద్ వసీం మహమ్మద్ గౌస్, మొహమ్మద్ ఫజల్ మహమ్మద్ యాకుబ్ పాషా, సయ్యద్ ఉమర్, మొహమ్మద్ ఖదీర్, మహమ్మద్ కైసర్, మహమ్మద్ ఖదీర్ ఉల్లా, సయ్యద్ మేరాజ్ పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో యువరైతు మృతి



**తల్లాడ,జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కరెంట్ షాక్ తో యువరైతు మృతి చెందిన సంఘటన తల్లాడ మండలం గొల్లగూడెంలో బుధవారం చోటుచేసు కుంది. స్థానికులు తెలిపి వివరాల ప్రకారం మండల పరిధిలో గొల్లగూడెం గ్రామం నకు చెందిన గొలమందుల శ్రీనివాసరావు (సుబ్బు (34 ) తను కౌలు తీసుకున్న పంట పొలానికి మోటార్ వేసి నీరు పెట్టడానికి మధ్యాహ్నం వ్యవసాయ భూమి దగ్గరికి వెళ్ళాడు మోటార్ ఫీజు వేసే సందర్భంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై అక్కడే ప్రాణాలు కోల్పో యాడు. కుటుంబ సభ్యులు మధ్యాహ్నం వెళ్ళిన వ్యక్తి ఇంకా ఇంటికి తిరిగి రాకపో వడంతో అనుమానం వచ్చి వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి చూడగా అక్కడ విగతజీవిగా పడి ఉన్న శ్రీనివాసరావును చూసి కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ సంఘటనతో కుటుంబ సభ్యుల రోదనలతో గొల్లగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం ఖమ్మం తరలించినారు.

# భక్తుల సౌకర్యార్థం మెరుగైన రవాణా సేవలు

ఖమ్మం రీజనల్ మేనేజర్ ఎ. సరి రామ్

మేడారం భక్తుల అవసరాలకనుగుణంగా బస్సుల ఏర్పాటు

సమ్మక్క, సారక్క జాతరకు సంబంధించిన సమీక్ష సమావేశంలో ఆర్ఎం సరిరామ్




**ఖమ్మం ప్రతినిధి, జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సమ్మక్క, సారక్క జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం మెరుగైన రవాణా సేవలు అందించాలని, భక్తుల అవసరాలకనుగుణంగా బస్సులను ఏర్పాటుచేయాలని ఖమ్మం రీజనల్ మేనేజర్ ఎ. సరి రామ్ అన్నారు. సమ్మక్క, సారక్క జాతరకు సంబంధించి ఖమ్మం రీజియన్‌లోని డిపో మేనేజర్లు, ట్రాఫిక్, గ్యారేజ్ సూపర్‌వైజర్లు, డిపో ఎంప్లాయీ వెల్ఫేర్ కమిటీ సభ్యులతో ఖమ్మం రీజనల్ మేనేజర్ ఎ. సరి రాం అధ్యక్షతన మేడారంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం మేడారంలో ఏర్పాటుచేసిన రవాణా సౌకర్యాలను పరిశీలించిన అనంతరం సమ్మక్క సారలమ్మ అమ్మవారుల దర్శనం చేసుకుని ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అధికారులు తమ అనుభవాలను తెలియజేస్తూ, మేడారం జాతర విజయవంతం కావడానికి అవసరమైన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ సరి రామ్ మాట్లాడుతూ... సూపర్‌వైజర్లు, అధికారులు అందరూ సమన్వయంతో కలిసి పనిచేస్తూ కండక్టర్లు, డ్రైవర్లను ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించేలా, భక్తుల రవాణా అవసరాలకు అనుగుణంగా బస్సులను ఆపరేట్ చేసేలా ప్రోత్సహించాలని అన్నారు. తద్వారా భక్తులకు మెరుగైన రవాణా సేవలు అందిస్తూ మేడారం జాతర విజయవంతం కావడంలో ప్రతి ఒక్క ఉద్యోగి భాగస్వామ్యం అవ్వాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ వి. మల్లయ్య, ఖమ్మం రీజియన్ డిపో మేనేజర్లు, పర్సనల్ ఆఫీసర్ సంపత్, ట్రాఫిక్, గ్యారేజీ సూపర్వైజర్లు, సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ అధికారి కోటాజి, డిపోల నుంచి ఎంప్లాయి వెల్ఫేర్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ నగర సమగ్రాభివృద్ధి




● రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ● హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన వివిధ అభివృద్ధి అంశాలపై రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశం

**హన్మకొండ,జనవరి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పం తో ఉందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష పై హన్మకొండ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం (ఐ డి ఓ సి)లోని సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి, మంత్రి, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి లతో కలిసి వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, వరంగల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాల్వల వ్యవస్థ, పారిశుద్ధ్యం, ఇన్నర్ రింగ్ రోడ్డు, భద్రకాళి మాఢ వీధులు, భద్రకాళి చెరువు పూడికతీత పనులు, రెండు పడక గదుల ఇళ్లు, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, యూరియా, ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రబీ సీజన్ కు సంబంధించి సంసిద్ధత, తదితరు అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి పెండింగ్ లో ఉన్న సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించాలని గృహ నిర్మాణశాఖ ఎండి వి. పి. గౌతమ్ ను ఆదేశించారు. పైలెట్ గా చేపట్టిన గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అలాగే వాటికి చెల్లింపులు చేయాలని, గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాబడిన ఇళ్ల ను క్షత్ర స్థాయిలో పరిశీలించాలని హౌసింగ్ ఏం డి ని ఆదేశించారు. ఏప్రిల్ మాసం లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు. రెండు పడకల గదుల ఇళ్ల (2- బిహెచ్_) ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లో ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, స్థానిక ఎమ్మెల్యేల సూచనలను పరిగణనలోకి తీసుకొని పొజిషన్ లో ఉన్న లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలని అన్నారు. ఈనెల 20వ తేదీల్లోగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేసి మౌలిక సదుపాయలైన మంచి నీటి సౌకర్యం తో పాటు విద్యుత్తు, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలన్నారు. ఒక్కసారి లబ్ధిదారులను ఎంపిక చేశాక, ఎల్ 3, ఎల్ 2 అనే సమస్యలు ఉత్పన్నం కాకూడదని జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో రెండు పడక గదులకు లబ్ధిదారుల ఎంపిక జనవరి 31లోగా పూర్తి చేయాలని కలెక్టర్ల ను ఆదేశించారు. రెండు పడక గదుల ఇండ్లకు సంబంధించిన అన్ని సమస్యలు ఈనెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ఫారెస్ట్, రెవెన్యూ శాఖల మధ్య నెలకొని ఉన్న భూములకు సంబంధించిన సమస్యల ను పరిష్కరించేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కాజీపేట బస్టాండ్ స్థలం కోసం రైల్వే శాఖ ప్రతిపాదించిన స్థలం కోసం జిల్లాతో పాటు చుట్టు పక్కల జిల్లాల కలెక్టర్లు రైల్వే ట్రాక్ ల పక్కన ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. భూ భారతిలో పెండింగ్ అప్లికేషన్లను త్వరగా పూర్తి చేయాలని, అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, సాదా బైనామా దరఖాస్తులను కూడా పరిష్కరించాలన్నారు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ కమలాపూర్, న్యూ శాంపేటలో రెండు పడక గదుల ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టామని, తుది దశకు చేరుకుందన్నారు. అంబేద్కర్ నగర్ రెండు పడక గదుల ఇండ్లకు సంబంధించి తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ నిర్వహణ కు రూ. 30 లక్షలతో పనులు చేపట్టేందుకు చర్యలు చేపడుతునట్లు తెలిపారు. రైతులకు యురియా పంపిణీకి సంబంధించి జిల్లాలో ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా పంపిణీ జరుగుతుందని, సరిపోను యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అధికారులు కొంత కఠినంగా వ్యవహరించినా అంతిమంగా ప్రజలకు న్యాయం జరగాలని అన్నారు. యూరియా పంపిణీలో ఏ చిన్న సమస్య తలెత్తకుండా కలెక్టర్లు చర్యలు చేపట్టాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు మొదటి దశ స్ట్రెచ్ పనుల భూసేకరణ పూర్తి కావడం జరిగిందని, రెండవ దశ స్ట్రెచ్ పనులను రూ.305 కోట్ల తో చేపట్టే భూసేకరణకు త్వరగా టెండర్ ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. భద్రకాళి మాడ వీధుల పనులను రూ.30 కోట్లతో చేపడుతున్నామని, పూజారుల నివాస గదులు సత్రం పనులు కొనసాగుతున్నాయని మాడ వీధులకు చెందిన లో లయింగ్ ప్రాంతాలు పూడ్చే పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలను సమీక్ష సమావేశంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ ను అంత పెద్ద స్థాయిలో అభివృద్ధి చేసేందుకు సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో వరంగల్ గొప్పతనాన్ని, వరంగల్ అవసరాన్ని గుర్తించి వరంగల్ ఎయిర్పోర్ట్ ను తీసుకు వస్తున్నారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పై అభిమానానికి, శ్రద్ధకు నిదర్శనం ఎయిర్పోర్ట్ అని పేర్కొన్నారు. ఇంటి ఇలవేల్పుగా ఆదివాసీలకే కాకుండా గిరిజనేతరులు, కోట్లాదిమంది భక్తుల కొలువుదీరిన దేవతలు సమ్మక్క సారలమ్మలు అని అన్నారు.

కొంగు బంగారం లాగా కోరుకున్న కోరికలు తీరుతున్నాయి కాబట్టి కులము మతము ప్రాంతం అనే భేదాలు లేకుండా పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారని చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వివిధ వసతులను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించిందన్నారు. గద్దెలతోపాటు ఆలయ ప్రాంగణం పునరుద్ధరణ పనులు మొదలు పెట్టామని.. వాటి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించి పనులను ప్రారంభించారని అన్నారు.

పునర్ధరణ పనులను ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్య వేక్షస్తున్నారని పేర్కొన్నారు. జాతరను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు.